


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

మంగళవారం 04 నవంబర్ 2025


# అనుమతులేకుండా లేఅవుట్లు

## అసైన్మెంట్ భూముల్లో రోడ్లు ప్రభుత్వ ఆదాయానికి కోట్లు నష్టం

**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండల పరిధిలోని మునిదేవునిపల్లి, మన్నాన్పల్లి కోనాపూర్ గ్రామాల శివార్లలో గత మూడు సంవత్సరాలుగా అక్రమ లేఅవుట్లు, వెంచర్ల పేరుతో భారీ స్థాయిలో నిర్మాణాలు సాగుతున్నాయి. ప్రాథమిక లేఅవుట్ పర్మిషన్ మాత్రమే తీసుకుని, పూర్తి అనుమతులు లేకుండానే చుట్టుప్రహరీ గోడలు, పెద్ద గేట్లు, సొగసైన ఆఫీస్ బ్లాకులు నిర్మించి రైతుల పొలాల రహదారులు మూసేసిన ఘటనలు వరుసగా చోటుచేసుకుంటున్నాయి.

పూర్తి అనుమతుల్లేకుండా నిర్మాణాలు

ప్రతి వెంచర్ 10% భూమిని గ్రామపంచాయతీకి రిజిస్టర్ చేయాలి, మరొక 15% భూమిని మార్ట్గేజ్ చేయాలి అనే నిబంధనలు ఉన్నప్పటికీ, మండలంలోని ఏ ఒక్క వెంచర్ కూడా ఈ నియమాలను పాటించడం లేదు. నిబంధనలకు తూట్లు పొడుస్తూ వెంచర్ యజమానులు ప్లాట్లు అమ్మేసుకొని కోట్లకు వసూలు చేస్తూ, ప్రభుత్వ ఆదాయానికి భారీ నష్టం కలిగిస్తున్నారు.

అసైన్మెంట్ భూముల్లోనే రోడ్లు అధికారుల



మిగతా 7 లో..

# నష్టపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలి

## బిజెపి శాసనసభాపక్ష నేత మహేశ్వర్ రెడ్డి.....



**మద్దూర్/మేజర్ న్యూస్.....**

తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షాలకు పంటలు దెబ్బతిన్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం పంట నష్టపరిహారం చెల్లించి రైతాంగాన్ని ఆదుకోవాలని భారతీయ జనతా పార్టీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం మద్దూరు మండలంలోని లద్నూర్ గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంటలను స్థానిక బిజెపి నాయకులతో కలిసి ఏలేటి మహేశ్వర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల కురిసిన వర్షాలకు లక్షలాది ఎకరాలలో పంటలు దెబ్బతిన్నాయన్నారు. పంటలు నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ఓవైపు పంటలు నష్టపోయి రైతులు ఇబ్బందులు పడుతుంటే మరోవైపు సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ బొంబాయి పర్యటనాలతో పెండ్లిలో పేరంటాలంటూ పబ్బం గడుపుతున్నారని ఎద్దేవా చేశారు. పంటలు నష్టపోయి రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతుంటే సీఎం రేవంత్ రెడ్డి పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. నష్టపోయిన పంటలకు ఎకరాకు పదివేల రూపాయలు ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చి ఏ ఒక్క రైతు ఖాతాలో నేటికీ డబ్బులు జమ కాలేదన్నారు. కేవలం పేపర్ స్టేట్మెంట్లకే పరిమితమైన రేవంత్ రెడ్డి రైతులపై మొసలి కన్నీరు కార్చుతూ గాలి మోటార్లలో తిరుగుతూ గాలి

మిగతా 2 లో..

# డబుల్ బెడ్ రూమ్‌లను రాష్ట్రానికే.. ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం

- విద్య, వైద్యానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత
- రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్య సౌకర్యాల కల్పనకు మొదటి ప్రాధాన్యమిస్తుంది

- సంక్రాంతి నాటికి అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను ప్రారంభం
- రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సి.దామోదర రాజనర్సింహ

**రామచంద్రాపురం: మేజర్ న్యూస్**

కొల్లూరు డబుల్ బెడ్ రూమ్ కాలనీని తెలంగాణ రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన కాలనీగా రూపొందించడానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధ్యక్షతన రామచంద్రాపురం మండలం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొల్లూరు టు బిహెచ్కె కాలనీలో విఎస్టి కంపెనీ సిఎస్ఆర్ నిధులు రూ.8 కోట్లతో నిర్మించనున్న 60 గదుల పాఠశాల, డైనింగ్ హాల్, అంగన్వాడి కేంద్రం నిర్మాణం పనులకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, గృహ నిర్మాణ సంస్థ ఎండి గౌతమ్ ముఖ్య అతిథులుగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. కొల్లూరు డబుల్ బెడ్ రూమ్ కాలనీ భవిష్యత్తులో ఎంతగానో అభివృద్ధి చెందే అవకాశం ఉందని అన్నారు. సుమారు 15 వేల కుటుంబాలకు చెందిన లక్షమంది ప్రజలు టు బిహెచ్కె కాలనీలో నివాస ఉండేందుకు వీలుగా కాలనీలో అన్ని రకాల సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తున్నదనీ అన్నారు. కాలనీలో ప్రహరీ గోడ నిర్మాణం క్రీడా మైదానం ఏర్పాటు కు త్వరలో చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. కాలనీ నుండి నాంపల్లి, చార్మినార్, హైదరాబాద్ వైపు బస్సులు సౌకర్యం




మిగతా 2 లో..

# ఎవరికి వారే యమునా తీరే

**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండల రాజకీయాల్లో ఉత్కంఠ తారస్థాయికి చేరింది. హైకోర్టు స్టేతో స్థానిక సంస్థల ఎన్నికలు నిలిచిపోవడంతో ప్రధాన పార్టీల నాయకులు



మిగతా 2 లో..

## డబుల్ బెడ్ రూమ్‌లను రాష్ట్రానికే..

# ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం





(మొదటి పేజీ తరువాయి..)

లేదని కాలనీవాసులు తెలపడంతో నాలుగు రోజుల్లో బస్సు సౌకర్యం కల్పించనున్నట్లు మంత్రి హామీ ఇచ్చారు. కాలనీలో రూ 8 కోట్ల సిఎస్ఆర్ నిధులతో పాఠశాల భవన నిర్మాణానికి వివిఎస్టి కంపెనీ ముందుకు రావడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ నెల 10 నుంచి సన్నబియ్యం అందేలా చర్యలు చేపట్టాలని, పోలీస్ ఔట్ పోస్టును ఏర్పాటు చేస్తామని అన్నారు. దీని కోసం తమ హౌసింగ్ శాఖకు చెందిన భవనాన్ని పోలీసు శాఖకు ఇస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులను మంత్రి అభినందించారు. వారం రోజులలో కాలనీలో పోలీసు పోస్టు ఏర్పాటు అయ్యేలా చర్యలు తీసుకోవడంతో పాటు పనిచేయని సీసీ కెమెరాలు వెంటనే మనుమతులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. అనంతరం రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం కోసం పనిచేస్తున్నదని అన్నారు. ప్రత్యేక కమ్యూనిటీలకు చెందిన కుటుంబాల చెందిన సుమారు లక్ష మంది ప్రజలు కాలనీలో నివాసం ఉంటున్నారని కాలనీలో నివాసం ఉండే వారికి విద్య వైద్య పరంగా అన్ని రకాల సేవలు అందేలా చర్యలు తీసుకోనున్నట్లు మంత్రి హామీ ఇచ్చారు. మీ ఇంటి ముంగిట్లోనే డాక్టర్లు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారని చెప్పారు. సంక్రాతికి కాలనీలో ఆరు పడకగదుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి హామీ ఇచ్చారు. అంతకుముందు తెల్లాపూర్ టు బిహెచ్చె కాలనీలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనులను మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర్ రాజనర్సింహ, కలెక్టర్ పి.ప్రావీణ్య లతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, గృహ నిర్మాణ శాఖ ఎంపీ గౌతమ్, అదనప కలెక్టర్ చంద్రశేఖర్, ఆర్డిఓ రాజేందర్, డీఈవో వెంకటేశ్వర్లు, రామచంద్రాపురం తహసీల్దార్ సరస్వతి, తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ అజయ్ కుమార్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు, సంబంధిత శాఖ అధికారులు, కాలనీవాసులు పాల్గొన్నారు.





## నష్టపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలి

(మొదటి పేజీ తరువాయి..)

మాటలతో పబ్బం కడుక్కుంటున్నారని అన్నారు. తాము ఎక్కడికి వెళ్ళినా రైతులు తమ బాధలు చెప్పుకుంటూ కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారని అన్నారు. నష్టపోయిన రైతాన్ గానికి ఎకరానికి 30 వేల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని లేని పక్షంలో రైతులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీ నరసయ్య, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సౌడ రమేష్, రాష్ట్ర నాయకులు అంకుగారి శశిధర్ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ గొంగోని సురేష్ గౌడ్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ఉమారాణి, బిజెపి జిల్లా కార్యదర్శి కూరెల్ల రాజు గౌడ్, బీజేవైఎం రాష్ట్ర నాయకులు సోగాల మనోజ్ కుమార్, బిజెపి మండల అధ్యక్షులు మోకు ఉదయ్ రెడ్డి, జిల్లా నాయకులు రాపాక బుచ్చిరెడ్డి, కర్రే వీరన్న, మేక సుధర్మ, బొంగోని బాలు, రవీందర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఎవరికి వారే యమునా తీరే

(మొదటి పేజీ తరువాయి..)

గందరగోళంలో పడ్డారు. ఎప్పుడు ఎన్నికలు వస్తాయో స్పష్టత లేకపోవడంతో కేడర్ స్తబ్ధంగా మారింది. అయితే ఈ నిశ్శబ్దం వెనుక తీవ్ర అంతర్గత కదలికలు, వ్యూహాత్మక చర్చలు సైలెంట్‌గా కొనసాగుతున్నాయి.గులాబీ గూటిలో విభేదాల మంటలు చెలరేగుతున్నాయి. 10 ఏళ్లపాటు అధికారంలో ఉండి ప్రజాప్రతినిధులతో చుట్టుముట్టినా, ఇప్పుడు అదే పార్టీలో నమ్మకం తగ్గిందనే మాటలు వినిపిస్తున్నాయి. తమ సొంత నాయకులపైనే సందేహం, భయం, అపోహలతో కొందరు ఇతర పార్టీల బలమైన నేతల కోసం ఎదురుచూస్తున్నారు.కాంగ్రెస్‌లో కూడా అంతే పరిస్థితి. పాత కేడర్‌ను నిలబెట్టాలా, కొత్త బలమైన సామాజిక వర్గాల నేతలకు అవకాశం ఇవ్వాలా అన్నదానిపై చర్చ కొనసాగుతోంది. కొందరు నాయకులు తమ సన్నిహితుల వద్ద అసంతృప్తిని వెల్లగక్కుతున్నారు. టికెట్ నిర్ణయాలు ఎత్తుగడల క్రీడగా మారాయన్నది లోతైన వాస్తవం.రెండు పార్టీల్లోనూ సమిష్టి నిర్ణయాల లేమి, కేడర్‌లో గందరగోళం, అధిష్టాన ఆధారిత నిర్ణయాలు ఇప్పుడు పెద్ద ప్రశ్నగా మారాయిప్రజల మద్దతే నిజమైన బలం కానీ నాయకుల ఏకమైతేనే గెలుపు సాధ్యం ఇప్పుడు కొండాపూర్ రాజకీయాల సత్యం!

## తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ప్రధాన రోడ్డుపై

# రైతుల రాస్తారోకో

### జిల్లా అధికారులు వచ్చేంత వరకూ విరమించమని నిరసన

### మొలకెత్తిన ధాన్యంతో తహశీల్దార్ ఎదుటి ధర్నా

### కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన అధికారులు

**మేజర్ న్యూస్, నంగునూరు:-**

వర్షం కారణంగా తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని నంగునూరు తహశీల్దార్ కార్యాలయం చౌరస్తా ప్రధాన రోడ్డుపై రైతులు రాస్తారోకో చేపట్టారు. సోమవారం నంగునూరు–సిద్దిపేట ప్రధాన రోడ్డుపై క్రిమిసంహారక మందు డబ్బాలతో రైతులు బైఠాయించి అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు రైతులకు మద్దతు పలికి రాస్తారోకో లో పాల్గొనగా రాజగోపాల్ పేట ఎస్సై టి.వివేక్ పోలీసుల ఆధ్వర్యంలో సంఘటన స్థలానికి చేరుకుని రైతులకు నచ్చజెప్పారు. రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలతో ధాన్యం కాపాడేందుకూ ఎన్నో ప్రయత్నాలు చేసినా ఏ అధికారి, ప్రజాప్రతినిధులు రైతువేదిక వద్ద ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని సందర్శించ లేదని ఆరోపించారు. జిల్లా స్థాయి అధికారులు వచ్చేంత వరకు విరమించమని తెగేసి చెప్పారు. సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను వచ్చి సంబంధిత అధికారులకు ఫోన్ లో సమాచారాన్ని అందజేసిన విరమించమని మొండికేశారు. తహశీల్దార్, వ్యవసాయ అధికారి వచ్చి ధాన్యం కొనుగోలు విషయంలో సమాధానం చెప్పేంత వరకు రోడ్డు పై నుంచి కదిలేదు లేదని స్పష్టం చేశారు. మీతో మేము ఉండి సమస్యలు పరిష్కారం అయ్యే వరకు ఉంటామని సీఐ సర్ది చెప్పి తహశీల్దార్ కార్యాలయం వరకు వారిని తీసుకెళ్ళారు. కొనుగోలు కేంద్రంలో కనీస సౌకర్యాలు లేవని తహశీల్దార్ మాధవి కి పిర్యాదు చేశారు. కనీసం త్రాగు నీరు కూడా లేదని, వ్యవసాయ అధికారి గీత ఫోన్ చేసిన లిఫ్ట్ చేయదని రైతులు ఆరోపించారు. కొనుగోలు కేంద్రాన్ని సందర్శించాలని కోరడంతో పోలీసుల ఆధ్వర్యంలో వెళ్ళి తడిసిన ధాన్యాన్ని, వర్షానికి కొట్టుకపోయి మొలకెత్తిన ధాన్యాన్ని పరిశీలించారు. తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన రైతులను ఆదుకుంటామని తహశీల్దార్ హామీ ఇచ్చారు. చివరకు మండల వ్యవసాయ అధికారి గీత రాగానే రైతులు ప్రశ్నల వర్షం కురిపించారు. అనంతరం డిస్ట్రిక్ట్ కో–ఆపరేటివ్ ఆఫీసర్ వరలక్ష్మీ కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి నిర్వాహకులకు, రైతులకు పలు సూచనలు చేశారు. త్వరితగతినా ధాన్యం కొనుగోలు చేపట్టాలని ఆదేశించారు. డీసీఓ కు వ్యవసాయ అధికారి గీత ను తొలగించాలని, అదే విధంగా కొనుగోలు కేంద్రం అక్రమాలపై వినతి పత్రాన్ని అందజేశారు.



BEFORE THE MOTOR ACCIDENTS CLAIM TRIBUNAL-CUM-PRINCIPAL DISTRICT JUDGE: RANGAREDDY DISTRICT AT: L.B. NAGAR
O.P. No. 436 of 2024
Between:
Narsapuram Swamy&Another ...Petitioners
And
Mr. Bitla Kiran Kumar & Others ...Respondents
To
2. Mr. Domalapally Karunakar, S/o. Srinivas Aged: Major, Occupation: Business, R/o.H.No.1-5, Khazipet Village, Narsapur Mandal, Medak District-502316.
NOTICE
Please take notice that in the above matter the petitioner had filed case against you Respondents No. 2 for compensation for Rs.6,00,000/- and the same is posted for your appearance on 01-12-2025.
You are advised to appear on 01-12-2025 at 10-30 a.m. before the said court either in person or through an Advocate failing which, the case will be decided exparte.
(BY THE ORDER OF THE COURT)
Date:02-11-2025
Place: Hyderabad.
M/s. CHINTALA YADAIAH R. ANJAIAH, S. YADAGIRI CH. RAJU, Advocates
23-78/11, 15th cross,R.K.Nagar, Anandbagh, Malkajgiri, Hyderabad-47.
9849269006, 9701814442

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

### ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్:



**పాపన్నపేట మేజర్ న్యూస్:**

రైతులు వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయిస్తే మద్దతు ధర లభిస్తుందని, రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సూచించారు. సోమవారం మండల పరిధిలోని అన్నారం, ఎల్లాపూర్, యూసుఫ్ పేట లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దళారులను నమ్మి మోసపోవద్దని, తాలు లేకుండా, ప్రభుత్వం నిర్ణయించిన తేమ శాతం దాటకుండా రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు తూకంలో పారదర్శకత వహించాలన్నారు. ఈ కార్యక్రమ ంలో మండల నాయకులు ప్రభాకర్ రెడ్డి, గోవింద్ నాయక్, మాజీ జెడ్పిటిసి మల్లప్ప ,ఆకుల శ్రీనివాస్, నరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బి.జే.పి ఆధ్వర్యంలో మండల కార్యాశాల కార్యక్రమం

**చేర్యాల మేజర్ న్యూస్**



చేర్యాల మండలం వెచరేని గ్రామంలో భారతీయ జనతా పార్టీ జనగామ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ పిలుపుమేరకు చేర్యాల మండల అధ్యక్షులు వడ్లకొండ సంజీవులు గౌడ్ ఆధ్వర్యంలో మండల కార్యాశాల నిర్వహించడం జరిగింది మండల అధ్యక్షులు వడ్లకొండ సంజీవులు గౌడ్ మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా పంట పొలాలు తీవ్రంగా నష్టపోయాయి నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని అన్నారు అలాగే 6,7 తేదీలలో జనగామ జిల్లాలో చేపట్టిన దీక్షను విజయవంతం చేయాలని ప్రతి గ్రామం నుండి నాయకులు పెద్ద సంఖ్యలో ఈ దీక్షలో పాల్గొనలని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బూరుగు సురేష్ గౌడ్, మరియు రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ నర్ర మహేందర్ రెడ్డి , జనగామ జిల్లా కార్యదర్శి కాశెట్టి పాండు , చేర్యాల పట్టణ అధ్యక్షులు కరక తిరుపతి రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి తౌట బాలరాజు, సీనియర్ నాయకుడు ముచ్చంతుల సిద్ధారెడ్డి , గోపాల్ రెడ్డి ,పట్టణ ప్రధాన కార్యదర్శి ఫంగ సిద్ధి లింగం, నాయకులు కుర్రారం బాల నర్సయ్య , మండల ఉపాధ్యక్షులు కేతోజు చంద్రశేఖర్ చారి, మండల కార్యదర్శులు రవి చారి, గంధాల సత్యనారాయణ , బూత్ అధ్యక్షులు గుంటి రాములు, మాచర్ల ప్రవీణ్ గౌడ్, కేతోజు సాయికుమార్ చారి, బండారి ఐలయ్య, రాళ్ళబండి తిరుపతి,ముస్త్యాల శ్రీనివాస్,మారబోయిన మహేష్,నరేష్,అనిల్,సత్యం, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసి బస్సు ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు ప్రభుత్వం ఆదుకోవాలి

**రేగోడు మేజర్ న్యూస్:**



ఆర్టీసి బస్సు ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని సీనియర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు బాలయ్య సోమవారం అన్నారు. రంగారెడ్డి జిల్లా లో జరిగిన రోడ్డు ప్రమాదంలో బస్సు టిప్పర్ ఢీకొనగా సుమారు 20 మంది ప్రయాణికులు మరణించడం చాలా బాధాకరం అని అన్నారు. మృతి చెందిన కుటుంబాలకు తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పేర్కొన్నారు.

## మిషన్ భగీరథ క్వాలిటీ కంట్రోల్ ఏఈ పర్యవేక్షణ

**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండలం లోని నగరం గ్రామంలో మిషన్ భగీరథ క్వాలిటీ కంట్రోల్ ఏఈ సుధాకర్ మరియు నిజంపేట్ మండలం మిషన్ భగీరథ ఏఈ బిక్షపతి ఇయర్లీ డేటా అప్డేషన్ లో భాగంగా నగరం గ్రామ పంచాయతీ కార్యాలయం యందు మిషన్ భగీరథ కు సంబంధించిన రిజిస్టర్ లను తనిఖీ చేసి అనంతరం నగరం తండాలో వాటర్ ట్యాంక్ లను మరియు కొన్ని ఇండ్లకు వెళ్లి మిషన్ భగీరథ నీటి సరఫరా మరియు నాణ్యత గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మొహమ్మద్ ఆరీఫ్ హుస్సేన్, మిషన్ భగీరథ హెల్పర్ సంగు పరాశరాములు, గ్రిడ్ హెల్పర్ బలిజ భాస్కర్, గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్థులు తదితరులు ఉన్నారు.



# "ఇందిరమ్మ ఇచ్చింది భూములు లాక్కోవడానికా..?

## పేద రైతుల జోలికొస్తే సహించేది లేదు.. కలెక్టర్ ఆఫీసులో చిన్నకంజర్ల రైతుల ఆందోళన





**సంగారెడ్డి కలెక్టరేట్ మేజర్ న్యూస్, నవంబర్ 3:** పేదల జీవనాధారమైన అసైన్డ్ భూములను లాక్కోవడం అన్యాయం అంటూ చిన్న కంజర్ల గ్రామ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సంగారెడ్డి జిల్లా, పటాన్చెరు మండలంలోని చిన్న కంజర్ల గ్రామ అసైన్డ్ భూముల స్వాధీనంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ తెలంగాణ అసైన్డ్ ల్యాండ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రోళ్ల శివయ్య ప్రభుత్వం తక్షణమే ఈ ప్రక్రియను నిలిపివేయాలని విజ్ఞప్తి చేశారు. ఎర్రోళ్ల శివయ్య మాట్లాడుతూ ు "ఇందిరమ్మ ఇచ్చిన భూములను ఇప్పుడు లాక్కోవడం పేదల పట్ల అన్యాయం. చిన్న కంజర్ల గ్రామంలోని రైతులు తరతరాలుగా ఈ అసైన్డ్ భూములపై సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. ఈ భూములే వారి ఏకైక జీవనాధారం. ప్రభుత్వం పారిశ్రామిక పార్కు కోసం సర్వే నంబర్ 187లోని 20 గుంటల భూములను స్వాధీనం చేసుకోవాలనడం బాధాకరం. రైతులు భూములు కోల్పోతే వారి కుటుంబాలు రోడ్డున పడతాయి. పిల్లల విద్య, కుటుంబాల భవిష్యత్తు చీకటిలో కలిసిపోతుంది" అని పేర్కొన్నారు. అసైన్డ్ భూముల స్వాధీనం సామాజిక న్యాయానికి, జీవించే హక్కుకు (ఆర్టికల్ 21) విరుద్ధమని ఆయన అభిప్రాయపడ్డారు. పేద రైతుల కష్టార్జిత భూములను పరిశ్రమల పేరుతో లాక్కోవడం మానవ హక్కుల ఉల్లంఘన అని తీవ్రంగా ఖండించారు. "ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి చిహ్నంగా నిలవాలి. పేద రైతుల భూములను రక్షించి వారి జీవనోపాధిని కాపాడాలి. మానవతా దృక్పథంతో ప్రభుత్వం స్పందించి అసైన్డ్ భూముల స్వాధీనాన్ని తక్షణమే నిలిపివేయాలి" అని ఎర్రోళ్ల శివయ్య, రాములు గ్రామస్తులతో కలిసి కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో వినతి పత్రం అందించారు.

# మసకబారిన మహతి ఆడిటోరియం

**11 నెలలుగా అందుబాటులోలేని మహతి ఆడిటోరియం.**

**కోట్లు పెట్టి కట్టిన భవనాన్ని కొనసాగించలేకపోతున్న అధికారులు.**

**ఎమ్మార్పిఎస్ రాష్ట్ర నాయకులు పొన్నాల కుమార్ మాదిగ.**

**డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి.**




**గజ్వేల్ మెజర్ న్యూస్.**

గత ప్రభుత్వం హైద్రాబాద్ లోని లలితకళాతోరణం,రవీంద్రభారతి మాదిరిగా గజ్వేల్ పట్టణంలో అత్యాధునిక కట్టడాలతో 2019 లో నిర్మించిన ఆడిటోరియం గత 11 నెలలుగా నిరుపయోగంగా, చెత్తా చెదారంతో ప్రజలకు అందుబాటులో లేకుండా ఉన్న మహతి ఆడిటోరియాన్ని వెంటనే పున:ప్రారంభించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పొన్నాల కుమార్ మాదిగ,డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి సోమవారం నాడు మహతి ఆడిటోరియం దగ్గర ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సంసర్భంగా పొన్నాల కుమార్,ఏగొండ స్వామి మాట్లాడుతూ గత ప్రభుత్వం 2019 సంవత్సరంలో 19.47 కోట్ల రూపాయలతో 2 ఎకరాల విస్తీర్ణంలో 1100 మంది కూర్చునే విధంగా విశాలవంతమైన హాల్,200 మంది కూర్చునే విధంగా మిని హాల్ ను వివాహాలు, ప్రభుత్వ, కార్పోరేట్ ఈవెంట్లు, సాంస్కృతిక కార్యక్రమాలు వంటి వాటికీ అనుకూలంగా నిర్మించబడిందన్నారు. ఈ మహతి ఆడిటోరియం ను లిజ్ కు ఇవ్వడం ద్వారా ప్రభుత్వానికి ప్రతినెల 1,80,000 రూపాయల అదాయం కుడా వస్తుండేదన్నారు. గత 11 నెలలుగా ఆడిటోరియం అందుబాటు లోలేకపోవడం వలన ప్రభుత్వ ఖాజానికి,ప్రజలకు తీవ్రనష్టం జరుగుతున్నందున వెంటనే ప్రారంభించి ప్రజలకు ఆడిటోరియాన్ని అందుబాటులోకి తెవాలని డిమాండ్ చేశారు.

# గ్రామపంచాయతీ కార్యదర్శులతో సమావేశం

**మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్...**



దూల్మిట్ట మండల పరిషత్ కార్యాలయంలో దూల్మిట్ట ఎంపీడీవో వీర రాజు సోమవారం గ్రామపంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు ఇంటి పన్నులను పూర్తిస్థాయిలో వసూలు చేయాలని సూచించారు. గ్రామాలలో దోమల నివారణ కొరకు ఫాగింగ్ చేపట్టాలని గ్రామంలో పారిశుద్ధ్య పనులను పైప్ లైన్ రిపేర్లు లేకుండా చూసుకోవాలని సూచించారు. మల్టీపర్పస్ వర్కర్లకు ఇన్సూరెన్స్ లు చేయించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీ ఓ మాధవ్ జాదవ్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ ఆత్మహత్య



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సంగారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా పనిచేస్తున్న సందీప్ సంగారెడ్డి మహబూబ్ సాగర్ చెరువు కట్టపై రివాల్వర్ తో కాల్చుకొని సోమవారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కల్హేర్ కు చెందిన సందీప్ ఏడాదికాలంగా పట్టణ పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా పనిచేస్తున్నాడు విషయం తెలుసుకున్న ఎస్పీ పరి తోష్ పంకజ్ సంఘటన స్థలాన్ని చేరుకొని విచారణ చేపట్టారు.

# మునిపల్లిలో పరంజ్యోతి భగవతీ ఆలయ ప్రతిష్ఠాపన

**మునిపల్లి మేజర్ న్యూస్ :**



మండల కేంద్రమైన మునిపల్లి లో శ్రీ పరంజ్యోతి భగవతీ ఆలయాన్ని ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని సోమవారం నాడు అంగరంగా వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం శ్రీ పరం జోతి భగవతి భగవానుల శిశు రాలు ఐన త్రిషాజీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దేవాలయ నిర్మాణానికి మునిపల్లి గ్రామానికి చెందిన ఆకుల వీరన్న. వారణాసి చంద్రయ్యలు ముందుకు రావడంతో నిర్మాణం పూర్తైంది. స్థల దాత మొగుడంపల్లి రాచన్న, ఆలయ నిర్మాణ దాతలు టి. సత్యనారాయణ, కొండల్ రెడ్డి, అనిల్ కుమార్ తోపాటు భక్తుల సహకారంతో మూడు రోజుల పాటు ఘనంగా జరిగింది. అదేవిధంగా నావంతపురం బసవలింగం ఆకారపు శంకరగుప్త ఇంకా తదితరులు వారితోపాటు మదీనాగూడ అన్నపూర్ణ ఇంకో ఎంతో మంది పలు జిల్లాల నుంచి ఈ ఆర్థిక సాయం అందజేసి వాళ్లకు తోచిన సహాయం అందజేసి ఎంతో మంది పలు జిల్లాల నుంచి ఈ ఆర్థిక సాయం అందజేసి వాళ్లకు తోచిన సహాయం అందజేసి ఎంతోమంది కి మునిపల్లిఆలయ కమిటీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో సంజీవరెడ్డి, ఆకుల భద్రప్ప, నరసింహులు, పీఎస్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పైతర సాయికుమార్, ఆయా గ్రామాలకుచెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వాదాలు తీసుకున్నారు.

# ఐకెపి కొనుగోలు కేంద్రాలను సందర్శించిన ఏపిఎం

**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల పరిధిలోని నంద గోకుల్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసినటువంటి కొనుగోలు కేంద్రాన్ని ఏపీఎం అశోక్ సందర్శించారు. కొనుగోలు కేంద్రంలో వడ్ల తేమ శాతాన్ని పరిశీలించి 15% మ్యాచరు రావాలని రైతులకు సూచించారు. ఈ అకాల వర్షాలకు రైతులు అప్రమత్తంగా ఉండాలని వరి ధాన్యం తడవకుండా తాత్పత్రిలను అందుబాటులో ఉంచుకోవాలని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించేటప్పుడు నాణ్యత ప్రమాణాలను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిసి వెంకట రాజు,రవీందర్, ఐకెపి కొనుగోలు నిర్వాహకులు మంగమ్మ,వాణి,రజిత, తదితరులు పాల్గొన్నారు.



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే





**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సంగారెడ్డి మండలం ఇస్మాయిల్ ఖాన్ పేట వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ప్రారంభించారు... ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సూచించారు...కెసిఆర్ పాలనలో రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి సకాలంలో వారికి డబ్బులు జమ చేసే విధంగా కృషి చేశారని గుర్తు చేశారు... కాంగ్రెస్ పాలనలో రైతుల ఇబ్బందులు వర్ణాతీతం అని, కాంగ్రెస్ పాలనలో రైతులు సంతోషంగా లేరని అన్నారు. ..ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయరంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే మండిపడ్డారు... ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద తగిన బరువులు, గోనె సంచులు, టార్పాలిన్లను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు.రైతులకు ఎలాంటి కష్టం వచ్చిన వారికి అండగా ఉంటామని భరోసా నిచ్చారు.కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు చక్రపాణి ,గోనెలా రఘు, అధికారులు, రైతులు ఉన్నారు.

# సీఎం రేవంత్ వ్యాఖ్యలపై బీజేపీ ఆగ్రహం

## భారత సైన్యాన్ని అవమానించిన సీఎం వ్యాఖ్యలు

## మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి

**కొండాపూర్ మేజర్ న్యూస్**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో చేసిన వ్యాఖ్యలపై బీజేపీ కార్యకర్తలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత సైన్యం ఆపరేషన్ సింధూర్ లో సాధించిన విజయాన్ని అవమానించేలా మాట్లాడినందుకు మండల పరిధిలోని మల్కాపూర్ చౌరస్తాలో రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు నిరసన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి కొండాపూర్ మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యం వహించారు.ఆయన మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ ద్వారా పాకిస్తాన్‌కు గట్టి దెబ్బతీశిన భారత సైన్యాన్ని ఓ వర్గం ఓట్ల కోసం అవమానించడం దేశాన్ని అవమానించినట్లే” అని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ సింధూర్ విజయాన్ని ప్రపంచానికి తెలియజేయడానికి అన్ని పార్టీల పార్లమెంట్ సభ్యులను విదేశాలకు పంపినట్లు, అందులో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శశి థరూర్ కూడా ఉన్నారని గుర్తుచేశారు.‘ఇలాంటి విషయాలు తెలియక ముఖ్యమంత్రి వ్యాఖ్యలు చేయడం బాధాకరం” అని శ్రీకాంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అమ్రాది యెల్లయ్య, జిల్లా నాయకులు గొల్ల మల్లేశం, జిల్లా జెడ్పీ సభ్యులు రాజేందర్ రెడ్డి, యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సందీప్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి శివ, నాయకులు ప్రవీణ్ గౌడ్, మల్ల రెడ్డి, శ్రీనివాస్, హరికృష్ణ గౌడ్, సూర్య నాయక్, వెంకట్ రెడ్డి, మహేష్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.




# మాజీ మంత్రిని పరమార్శించిన నాయకులు

**జహీరాబాద్ మేజర్ న్యూస్ :**



తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావును సోమవారం జహీరాబాద్ వివిధ కుల సంఘాల నాయకులు పరమార్శించారు. సోమవారం కోకాపేటలోని మాజీ మంత్రి హరీష్ రావు వివాసనికి వెళ్ళి ఇటీవల స్వర్గస్తులైన తన తండ్రి చిత్రపటానికి పులు వేసి నివాళులు అర్పించారు వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని హరీష్ రావు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపినారు. ఈ కార్యక్రమంలో నాయకులు బరూర్ దత్తాత్రీ ముదిరాజ్, ఎం.డి. ఇబ్రహీం, తర్లపల్లీ రమేష్, టేకుమళ్ళ గణేష్, నరసింహారెడ్డి, శివరాజ్ తదితరులు ఉన్నారు.

# కలువట్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**



నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణం చుట్టూ లింకు రోడ్డులను కలిపే రింగు రోడ్డు నిర్మాణంలో బాగంగా మున్సిపల్ పట్టణంలోని బతుకమ్మ కుంట దగ్గర సోమవారం 6 కలువట్లకు డిఎంఎఫ్టి నిధుల ద్వారా 40 లక్షల రూపాయలు మంజూరు అయిన సందర్భంగా శంకుస్థాపన చేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, తదితర ఉన్నతాధికారులు మరియు మున్సిపల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# స్వర్ణనిధి డిపాజిట్ పథకం ద్వారా అధిక వడ్డీ:మేనేజర్ మమతా



**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన రాయికోడ్ లోని మండల శాఖ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లో డిపాజిట్ల సేకరణ మాసోత్సవంలో భాగంగా అధిక వడ్డీతో స్వర్ణనిధి డిపాజిట్ పథకం ప్రవేశ పెట్టడం జరిగిందని బ్యాంక్ మేనేజర్ మమతా తెలిపారు,ఈ సందర్భంగా సోమవారం నాడు రాయికోడ్ లోని పంచాయతీ కార్యాలయంలో స్వర్ణనిధి డిపాజిట్ పథకం కరపత్రాన్ని అవిష్కరించి ఈ పథకం గురించి పలువురు గ్రామస్తులకు వివరిస్తూ ఖాతాదారులు స్వర్ణనిధి డిపాజిట్ పథకంలో 444 రోజులు డబ్బును పొదుపు చేస్తే పౌరులకు 7.75 శాతం,వృద్ధులకు 8.25శాతం అధిక వడ్డీ చెల్లించడం జరుగుతుంది,ఈ పథకం ఈనెల 1వ తేదీ నుండి ప్రారంభం అయ్యింది కావున అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మరిన్ని వివరాలకు మీ దగ్గరలోని డీసీసీబీ బ్యాంక్ లో సంప్రదించాలని తెలిపారు.ఈయొక్క కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు

# గుర్తు తెలియని వ్యక్తి మృతి

**కొండాపూర్ మేజర్ న్యూస్**

మునిదేవునిపల్లి గ్రామ శివారులో గుర్తు తెలియని ఒక మగ వ్యక్తి రోడ్డు పక్కన పడి ఉన్నాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఆ వ్యక్తి గత కొంతకాలంగా బిచ్చమెత్తుకుని తింటూ రోడ్డు పక్కలలోనే నివసిస్తూ, గత మూడు రోజులుగా ఏం తినక, కదలలేని స్థితిలో పడి ఉన్నాడని చెప్పారు.ఈ సమాచారం నిన్న రాత్రి 7 గంటల సమయంలో పోలీసులకు తెలియగా, పోలీసులు ఆ వ్యక్తిని వెంటనే సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతుండగా ఈ రోజు ఉదయం 11 గంటలకు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారని ఎస్సై సోమేశ్వరి అన్నారు మృతుడు వయస్సు సుమారు 35 నుండి 40 సంవత్సరాల మధ్యగా ఉంటుందని ఈ వ్యక్తి వివరాలు తెలిసిన వారు కొండాపూర్ పోలీస్ స్టేషన్ ను సంప్రదించవలసిందిగా ఎస్సై సోమేశ్వర్ తెలిపారు సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు: 8712656748, 8712 656722

# విద్యాతో పాటు క్రీడలు రెండింటిలోను ముందుకు రావాలి



## ఎస్సై చైతన్య కిరణ్

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన రాయికోడ్ లోని ఆదివారంనాడు ప్రభుత్వ పాఠశాల ఎస్సీ హాస్టల్ రాయికోడ్ విద్యార్థులతో.స్థానిక ఎస్సై చైతన్య కిరణ్ మాట్లాడుతూ విద్యార్థులకు సూచనలు సలహాలు చేశారు. విద్యలో మంచి భవిష్యత్తు, క్రీడల్లో మంచి ఆరోగ్యం, ఇద్దరూ విద్యార్థుల జీవితానికి రెండు కాళ్ళు అని అన్నారు.పుస్తకాల పక్కన క్రీడలు కూడా ఉండాలి. కేవలం మార్కులు కోసం కాకుండా, శిక్షణ, క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసం కోసం చదవాలి. క్రీడలు శారీరక దృఢత్వం మాత్రమే ఇవ్వవు, టీమ్ వర్క్, సపోర్ట్, ఆత్మవిశ్వాసం కూడా పెంచుతాయి అని చెప్పారు.ప్రతి రోజూ 2 గంటలు మాత్రమే దృష్టి చేసి చదివినా, ఫోన్ , సోషల్ మీడియా దూరంగా పెట్టి చేస్తే ఫలితం ఖచ్చితమని సూచించారు. ప్రతి విద్యార్థి రోజుకు కనీసం 1 గంట ఫిజికల్ యాక్టివిటీ ఆటలు, రన్నింగ్, యోగా, సైక్లింగ్ ఏదైనా తప్పనిసరిగా పెట్టుకోవాలన్నారు.మీరు చదివి మంచి స్థానాల్లోకి రావాలి. నేటి విద్యార్థులు రేపటి పౌరులుగా మరియు నాయకులు. సమాజాన్ని ముందుకు నడిపేది మీరు. మీ మీద మీకే నమ్మకం ఉంటే ఏ లక్ష్యం అయినా సాధ్యం” అని విద్యార్థులను స్థానిక ఎస్సై చైతన్య కిరణ్ తేజ పరిచారు ఈ యొక్క కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ వంశీకృష్ణ, మరియు సిబ్బంది విద్యార్థులు ఉన్నారు

## నల్లవాగు ప్రాజెక్ట్ లో చేప పిల్లల విడుదల

# కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే







**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గంలోని సిర్గాపూర్ మండల పరిధిలోని నల్లవాగు ప్రాజెక్ట్ లో సోమవారం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం 2025-26 సంవత్సరానికి 100% రాయితీ పై నల్లవాగు ప్రాజెక్ట్ లో చేప పిల్లల విడుదల కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరం చేప పిల్లలు మొత్తం 11 లక్షల 40 వేయిల చేప పిల్లలను ఈ సంవత్సరం విడుదల చేయడం జరిగిందనీ ఈ సంవత్సరం విడుదల కొంచెం ఆలస్యం అయ్యింది దానికి బారి వర్షాలు కురవడం అలాగే ఈసారి టెండర్లు కూడా తొందరగా పూర్తి కాకపోవడం ముక్య కరణం అని ఎమ్మెల్యే అన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం ఉన్నపుడు చేప పిల్లల కాంట్రాక్టర్లకు 128 కోట్ల రూపాయలు బాగా అయి ఉండడంతో వారు టెండర్లు వేయడానికి కాంట్రాక్టర్లు ముందుకు రాకపోగా వాళ్ళ బకాయిలను చెల్లించి మరలా ఇప్పుడు కాంట్రాక్టర్ టెండర్లు వేయడానికి ముందుకు రావడంతో కొంచెం ఆలస్యమైందని ఇక ముందు అలా జరగదు అని ఎమ్మెల్యే సంజీవరెడ్డి హామీ ఇచ్చారు తెలంగాణ రాష్ట్ర మస్త్యా శాఖ మంత్రి కూడా ఒక గంగ పుత్రుడని వారుకూడా ముదిరాజ్ బిడ్డ అని కాబట్టి గంగ పుత్రుల సమస్యలు వారికి అన్ని తెలుసు కాబట్టి మీ సమస్యలు అన్ని పరిష్కరిస్తారని ఎమ్మెల్యే అన్నారు చేపలు పెద్దగా అయ్యాక మీరే గ్రామ గ్రామాన తిరిగి అమ్మడానికి కావలసిన సదుపాయోగాలు ప్రభుత్వం కల్పిస్తుందని కావున ఎవరు కూడా దళారులకు తక్కువ ధరకు అమ్మరదని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు పేదలకు 5 లక్షల రూపాయల ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం పేదలకు అందిస్తుందని కాబట్టి ఇలాంటి అవకాశం ఎవ్వరు కూడా వదులుకోవద్దని ప్రతి ఒక్కరు ఉపయోగించి కావాలని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట జిల్లా ఏడి గున్నల నర్సింలు మరియు తదితర ఉన్నతాధికారులు మరియు ప్రజలు గంగ పుత్రులు, కాంగ్రెస్ పార్టీ మండల ముక్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఆశ్రమానికి సంబంధించిన పనులు పూర్తి చేయాలని ఆదేశం

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



రంగంపేట పీఠాధిపతి శ్రీ మాధవానంద స్వామి తో కలిసి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి రామ్ నగర్ రామ్ మందిర్ లో చర్చించారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న ఆశ్రమంలో చేయాల్సిన ఏర్పాట్ల గురించి సమీక్షిస్తూ, అవసరమైన సూచనలు చేశారు. ఆశ్రమంలో అన్ని రకాల వసతులు సమకూర్చేలా అవసరమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సత్తన్న, నారాయణ, తోపాజీ అనంత కిషన్, పవన్ పంతులు, కూన సంతోష్, కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి చెడ్డ పేరు తెచ్చేందుకు హైడ్రా ప్రయత్నం జగ్గారెడ్డి

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



కాంగ్రెస్ పార్టీకి కాంగ్రెస్ ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావాలని కొంతమంది హైడ్రా అధికారులు పనిచేస్తున్నట్లు అనుమానం కలుగుతోంది. టిఆర్ఎస్ కు లాభం చేసేలా కాంగ్రెస్ పార్టీకి కాంగ్రెస్ ప్రభుత్వానికి నష్టం చేసేలా కొంతమంది అధికారులు అత్యుత్సాహం చూపిస్తున్నారని నాకని పిస్తోంది. వారిపైన హైడ్రా చీఫ్ రంగనాథ్ దృష్టి పెట్టాలి. అధికారులు అత్యుత్సాహం వల్ల కాంగ్రెస్ పార్టీకి కాంగ్రెస్ ప్రభుత్వానికి వస్తున్న చెడ్డ పేరుని ప్రతిపక్షాలు ఎక్కువగా జనంలోకి తీసుకెళ్తున్నాయి. నేను ఈ అంశాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి, పిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్ దృష్టికి తీసుకువెళ్తాను. అటువంటి అధికారుల కుట్ర లకు అడ్డుకట్ట వేయాలి. ఆ అధికారులపై చర్యలు తీసుకోవాలి దీనిపైన విచారణ కూడా జరగాలి. జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ నీ ఓడించేందుకు హైడ్రా నీ అడ్డుపెట్టుకుని కొంతమంది టిఆర్ఎస్ అనుకూల అధికారుల సహకారంతో టిఆర్ఎస్ పార్టీ ప్రయత్నం చేస్తున్నట్లు కనబడుతోంది. ఈ హైడ్రా దాడులను టిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియాలో ఎక్కువగా ప్రచారం చేస్తోంది. ఇప్పటిదాకా హైడ్రా దాడులు గురించి మాట్లాడని కేటీఆర్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని రోజు హైడ్రా జపం చేస్తున్నారు. హైడ్రా గురించి మాట్లాడుతున్నారు . కొంతమంది టిఆర్ఎస్ అనుకూల హైడ్రా అధికారుల వల్ల నష్టపోయిన వారు ఉంటే పిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్,సీఎం రేవంత్ రెడ్డికి, చెప్పి ఆ బాధితులను కలిసి వారి సమస్యలను తెలుసుకుంటాను అని ఆయన అన్నారు.

## వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం..

**వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్.**

వట్టిపల్లి మండలంలోని బిజిలి పూర్ గ్రామంలో వరి కొనుగోలు కేంద్రము సోమవారం నాడు ప్రారంభించినారు. రైతులకు కష్టము కాకుండా గ్రామాలలోనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మి శేశారెడ్డి అన్నారు. ఆత్మ కమిటీ చైర్మన్ కచూర్ రావు మాట్లాడుతూ! రైతులు దళారులకు అమ్మి నష్టపోకుండా, కొనుగోలు కేంద్రంలో అమ్ముకొని లబ్ధి పొందాలన్నారున్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి శేశారెడ్డి ,కచూర్ రావు తో పాటు సీసీ జనార్ధన్, ఎపిఒ సుధాకర్, గ్రామ ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.



# అనుమతులేకుండా లేఅవుట్లు

(మొదటి పేజీ తరువాయి..)

మౌనం?

కోనాపూర్ ముని దేవునిపల్లి శివారులోని ఓ ప్రైవేట్ వెంచర్ ప్రభుత్వ అసైన్మెంట్ భూమిలోంచే రహదారి వేసుకుంది. ఈ రహదారికి గ్రామపంచాయతీ అనుమతి ఉందంటూ నిర్వాహకులు చెబుతుండగా, ప్రభుత్వం నుండి అనుమతి లేకుండా ఆసైన్మెంట్ భూములను వాడరాదనే స్పష్టమైన నిబంధనలు ఉన్నాయ్. అయినప్పటికీ, స్థానిక నాయకుల పేర్లు చెప్పుకుంటూ ఏదేచ్ఛగా రోడ్లు వేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

రైతులపై ఒత్తిడి వెంచర్ల విస్తరణతో వ్యవసాయం దెబ్బతింటోంది

చుట్టుపక్కల రైతులకు పొలాల్లోకి వెళ్లే దారులు మూసేసి, పంట భూములకు చేరుకోలేని పరిస్థితి నెలకొంది. అక్రమ వెంచర్ల విస్తరణతో రైతుల హక్కులు, జీవనోపాధి నష్టం కలుగుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పేపర్లలో కథనాలు అధికారుల హడావిడి చర్యలు మాత్రం లేవు!

ఇప్పటివరకు పత్రికల్లో పలు కథనాలు ప్రచురితమైనప్పటికీ, నోటీసులు ఇచ్చాం నివేదికలు పంపుతున్నాం అన్న స్థాయిలోనే అధికారులు స్పందిస్తున్నారు. అక్రమాలు నిరూపితమైనప్పటికీ ఏ చట్టపరమైన చర్యలు తీసుకున్న రికార్డులే లేవు. పెద్దోళ్ళ అండదండలేనా? లేక అధికారుల నిర్లక్ష్యమా?

వెంచర్ల వెనుక స్థానిక పెద్దోళ్ళ మద్దతు ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కిందిస్థాయి ఉద్యోగులు "ఏం చేయలేము" అంటూ చేతులెత్తేస్తే, ప్రజలలో ప్రభుత్వ వ్యవస్థపై నమ్మకం దెబ్బతింటోంది.

ప్రజల విజ్ఞప్తి

జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు స్వయంగా విచారణ జరిపి అక్రమ వెంచర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి అసైన్మెంట్ భూములను రక్షించాలి

రైతుల పొలాలకు రహదారులు కల్పించాలి నిబంధనల ప్రకారం వెంచర్లు మాత్రమే కొనసాగించేందుకు చర్యలు చేపట్టాలి

## స్విమ్మింగ్ పూల్ లో విషాదం...

**నిర్లక్ష్యంతో ఇద్దరు బాలల మృత్యువు**

**నిర్లక్ష్యంతో ఇద్దరి బాలికల ప్రాణాలను బాలికొన్న అర్బన్ రైస్...**



**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని వాణి నగర్ అర్బన్ రైస్ లో నివాసం ఉండే షణ్ముఖ కుమార్, కుమార్తె ప్రజ్ఞ (9) విజయ్ రెడ్డి కుమార్తె అద్విక రెడ్డి (8) లు అదే కమ్యూనిటీలో ఉండే స్విమ్మింగ్ పూల్ లోకి ఈత కొట్టడానికి వెళ్లి నిన్న సాయంత్రం నీట మునిగి కొట్టుమిట్టు లాడుతూ కొనఊపిరితో ఉండగా వారిని స్థానికులు గుర్తించి హాస్పటల్ కు తరలించిన ఫలితం లేకపోవడంతో ఇద్దరూ మృత్యువాత పడ్డారు..అర్బన్ రైస్ కమ్యూనిటీలో ఎలాంటి ఫెసిలిటీస్ సౌకర్యాలు లేకపోవడంతో, మా పిల్లలను పొట్టన పెట్టుకున్న అర్బన్ రైస్ పై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు మండిపడుతున్నారు..కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన అమీన్పూర్ పోలీసులు,





## ఎన్ హెచ్ ఎం పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులకు

# పెండింగ్లో ఉన్న వేతనాలు ఇవ్వాలి

**కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలిలి**

**తెలంగాణ యునైటెడ్ మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ.**

**ఆహ్వాన సంఘం చైర్మన్ సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే మల్లికార్జున్ డిమాండ్.**




**సంగారెడ్డి మెజార్ న్యూస్.....**

ఎన్ హెచ్ ఎం పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులకు పెండింగ్లో ఉన్న 3 నెలల వేతనాలు ఇవ్వాలని కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని కార్మికులపై వేధింపులు ఆపాలని సమస్య పరిష్కారం కాకపోతే భవిష్యత్తులో పోరాటాలు నిర్వహిస్తామని ఆహ్వాన సంఘం చైర్మన్ సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జె, మల్లికార్జున్ అన్నారు ఈరోజు తెలంగాణ యున్కెటెడ్ మెడికల్ %డ% హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర 4వ మహాసభలను 2025 నవంబర్ 9వ తేదీన సంగారెడ్డి పట్టణంలో నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు ఆహ్వాన సంఘం చెర్మన్గా జె. మల్లిఖార్జున్ ఈ పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా ఆహ్వాన సంఘం చైర్మన్ ( సీఐటీయూ ) రాష్ట్ర ఉపాధ్యక్షులు జే, మల్లికార్జున్ మాట్లాడుతూ ఎన్ హెచ్ ఎం పరిధిలో పనిచేస్తున్న స్టాఫ్ నర్స్, ఏఎన్ఎం, సెకండ్ ఎన్ఎమ్ ఈసీఐఎన్, లకు గత 3 నెలల నుండి వేతనాలు రాక ఇబ్బందులు పడుతున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం చాలా దారుణమని ఆయన అన్నారు ఈ రాష్ట్ర మహాసభలో అన్ని సమస్యలు చర్చించి భవిష్యత్తులో పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు.మెడికల్ డిపార్ట్మెంట్లోని కాంట్రాక్టర్ సోర్సింగ్ ఎంప్లాయిస్ అందరికి వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని ఏఎన్ఎంల పని భారం తగ్గించాలని,1930 ఏ ఎన్ ఎం పోస్టులు , 2300 నర్సింగ్ ఆఫీసర్స్, 1284 ఎల్ టి, 735 ఫార్మసిస్ట్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ కోసం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనాలు చెల్లించాలని కోరారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడం లో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ఆరోగ్య శ్రీ మిత్రలా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. 104 ఉద్యోగులందరికీ జీతాలు ఇవ్వాలని, స్వంతజిల్లాలో నియమించాలని కోరారు. కామారెడ్డి జిల్లా లోని ఔట్ సోర్సింగ్ ఏ ఎన్ ఏం , ఫార్మసిస్ట్ లను కాంట్రాక్టు పద్ధతిలో మార్చాలని కోరారు. గవర్నమెంట జనరల్ హాస్పిటల్ లో 8 మంది డి ఈ ఓ లను తొలగించడం అన్యాయం అన్నారు వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఉద్యమం చేస్తామన్నారు. వచ్చే నెల నవంబర్ 9 రాష్ట్ర మహాసభ సంగారెడ్డి ఉంటుందని ఉద్యోగులందరూ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి సాయిలు ఆహ్వాన సంఘం జిల్లా కార్యదర్శి ఎం, యాదగిరి మెడికల్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు కే, యాదగిరి కే, సదానందం మెడికల్ యూనియన్ నాయకులు లక్ష్యం ప్రియ, లక్ష్మణ్, గణేష్, రాజు, రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీలకు సబ్సిడీపై పరికరాలు

**న్యాల్కల్,సూర్య మేజర్ న్యూస్ :**

5 ఎకరాల లోపు ఉన్న ఎస్సీ, ఎస్టీ చిన్న, సన్న గారు రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పరికరాలను అందిస్తున్నట్టు ఏవో అభినాష్ వర్మ సోమవారం నాడు ఒక ప్రకటనలు తెలిపారు. ఈ సందర్భంగా బ్యాటరీ, చేతి పంపులు, పవర్ ఆపరేటర్ స్ప్రయర్స్ , రొటావేటర్, కల్టివేటర్స్, ఆర్ సి ఉన్న రైతు లకు ట్రాక్టర్ కోసం దరఖాస్తు చేసుకున్నందుకు అవకాశం ఉందని, అందుకు సమీప ఏఈఓ లను సంప్రదించాలని సూచించారు. కావలసిన ధృవపత్రాలు అప్లికేషన్ ఫారం, పట్టాదార్ పాస్ పుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, ట్రాక్టర్ ఆర్ సి జిరాక్స్ తప్పని సరిగా జత చేయాల్సి ఉంటుందని తెలిపారు. లబ్ధిదారుల ఎంపిక తర్వాత సంబంధిత పరికరం సరఫరా చేసే కంపెనీ పేరును డిడి తీయాల్సి ఉంటుందన్నారు.

## కళ్యాణలక్ష్మీ షాది ముబారక్ సీ ఎం రిలీఫ్ ఫండ్

# చెక్కుల పంపిణీ



**టేక్మల్ సూర్య మేజర్ న్యూస్.**

: మండలానికి చెందిన కళ్యాణ లక్ష్మీ ,షాది ముబారక్ సీ ఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు టేక్మల్ మండల తహసీల్దార్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోనీ రైతు వేదికలో లబ్దిదారులకు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సత్యనారాయణ అధ్యక్షతన పంపిణీ చేయడం జరిగింది. మండల కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మ రమేష్ గారు మాట్లాడుతూ దామోదర్ రాజనర్సింహ గారి సహకారంతో కళ్యాణ లక్ష్మి మరియు సీ ఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు త్వరగా మంజూరు అవుతున్నాయని తెలిపారు. చెక్కులు పొందిన లబ్ధిదారులు మంత్రి గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా మైనార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ మజహర్ డైరెక్టర్లు పులి సత్యం, పాపయ్య, చిన్న మల్లేశం, సంగమేశ్వర్ ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి మహేష్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంగమేశ్వర గౌడ్ కాంగ్రెస్ నాయకులు భూమిరెడ్డి ,రామచందర్ ,భిక్షపతి, పులి రవి, రవి బాబు,ఎల్లయ్యా,ఖలీల్, కొట్టి ప్రవీణ్ , వివిధ గ్రామాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంగమేశ్వర్ ,హరి ప్రసాద్, శ్రీకాంత్ ,యూత్ నాయకులు సాయి శేషు గౌడ్, వసీం , తదితరులు పాల్గొన్నారు

# ఈ నేల 15వ తేది లోకదలత్




**మేజర్ న్యూస్ ప్రతినిధి**

రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సౌజన్యంతో సంగారెడ్డి కోర్ట్ నందు జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి భవాని చంద్ర ఈరోజు న్యాయవాదులతో ఈ నేల 15 వ తేది నా స్పెషల్ లోకదలత్ సందర్భం గా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం నందు న్యాయమూర్తి మాట్లాడుతు,రాజీ చేయదగ్గ పోలీస్ కేసులు, భార్యాభర్తల చిన్నచిన్న వివాదాలు, ఎక్సైజ్ కేసులు, బ్యాంక్ కేసులు తదితర కేసులు రాజీ చేయదగ్గ కేసులలో ఇరువర్గాలు లోక్ అదాలత్ ద్వారా రాజీ కుదుర్చుకోవచ్చు అన్నారు. క్షణికావేశంలో ఇరువర్గాలు చిన్న చిన్న తగాదాలు పడి కేసులు నమోదు జరిగి కోర్టు చుట్టూ తిరుగుతూ తమ తమ విలువైన సమయాన్ని వృధా చేసుకోకుండా కోర్టులో తమ తమ పై ఉన్నటువంటి కేసులను రాజీచేసుకుని సామరస్యంగా స్నేహభావంతో కలిసిమెలిసి ఉండాలి అన్నారు. మరియు న్యాయవాదులు అందరు సహకారం అందించి ఈ లోకదాలత్ నీ విజయవంతం చేయాలనీ, కక్షి దారులకు పెద్ద మొత్త%శీ% లో నష్టపరిహారం వచ్చేలా కేసులు పరిష్కరించుకోవాలని తేలిపారు.ఈ సమావేశం నందు జిల్లా ప్రధాన న్యాయమూర్తి .జి.భవాని చంద్ర ,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.సౌజన్య , జూనియర్ సివిల్ జడ్జిలు .ఆర్. అనిత , కె. ధన లక్ష్మి , దుర్గా రాణి ,బార్ ప్రెసిడెంట్ విష్ణు వర్ధన్ రెడ్డి ,సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# ప్రజావాణి 32 దరఖాస్తులు.

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి**



జిల్లాలో ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సూచించారు.సోమవారం కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి 32 దరఖాస్తుదారులు తమ సమస్యల పరిష్కారం కోసం అర్జీలు సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రతి అర్జీ పై తక్షణ చర్యలు తీసుకుని సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు అలాగే ప్రజల ప్రధాన సమస్యలపై పూర్తి దృష్టి ,పెట్టి పరిష్కార ప్రక్రియలను వేగవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి , డి.ఆర్.ఓ పద్మజ రాణి నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో మొక్కజొన్న విత్తనాలు..



**రామాయంపేట మేజర్ న్యూస్**

మండల ప్రజలకు మండల వ్యవసాయ అధికారి సోమలి ంగారెడ్డి రాయితీ పై మొక్కజొన్న విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఎన్ఎఫ్ ఎస్ఎం పథకం కింద 7 క్వింటాళ్ల హైబ్రిడ్ మొక్కజొన్న విత్త నాలను మండలానికి కేటాయించడం జరిగిందని 4kgల పాకెట్ మొత్తం ధర రూ: 1380/-రాయితీ రూ.400 రైతు చెల్లించవలసిన ధర రూ. 980,విత్తనాలు కావలసిన రైతులు తమ పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు మరియు బ్యాంకు ఖాతా జిరాక్స్ తీసుకొని రైతు వేదికలో వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలన్నారు.

## హరీష్ రావును పరామర్శించిన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్..

**రామాయంపేట మేజర్ న్యూస్**



మాజీ మంత్రివర్యులు సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు రామాయంపేట మాజీ ఎంపీపీ, మున్సిపల్స్ వైస్ చైర్మన్ పుట్టి విజయలక్ష్మి యాదగిరి, పరామర్శించారు. హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ మరణించడంతో హైదరాబాదులోని వారి నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట మండలమాజీ కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ అజీజ్, మాజీ ఎంపీటీసీ ఐలయ్య, కిరణ్,తదితరులు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి రగ్బీ క్రీడా పోటీలకు నిజాంపేట విద్యార్థి ఎంపిక

**రామాయంపేట మేజర్ న్యూస్**



తూప్రాన్ లోని సోషల్ వెల్ఫేర్ బాలుర స్కూల్ గ్రౌండ్ లో జరిగిన 69వ %జా+ఖీ% అండర్ 17 బాల,బాలికల క్రీడల్లో భాగంగా ఉమ్మడి మెదక్ జిల్లా రగ్బీ సెలక్షన్స్ లో నిజాంపేట మండల కేంద్రానికి చెందిన విద్యార్థి కార్తీక్ గౌడ్,సెలెక్ట్ కావడం జరిగిందని నిజాంపేట జిల్లా పరిషత్ హై స్కూల్ పీ.జీ హెచ్.యం జ్ఞానమాల,పి.డి ప్రవీణ్, ప్రకటనలో తెలిపారు.ఇక్కడ ఎంపికైన క్రీడాకారులు నవంబర్ నెలలో మహబూబాబాద్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. విద్యార్థి ఎంపిక పట్ల ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు.